క్లుప్తంగా

పాఠశాలకు ప్యూరీ ఫయర్ వితరణ



గార్ల: మండలంలోని వెంకటియాతండా ఎంపీపీఎస్ పాఠశాలకు అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు భూక్యా వీరన్న రూ.22వేలతో వాటర్ ప్యూరీ ఫయర్‌ను సోమవారం పాఠశాలకు వితరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటయ్య, పాఠశాల చైర్మన్ రేణుక, రమేష్, సోమ్లా, బిక్కు, హరి, నందు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను కేటాయించాలి

నెల్లికుదురు: మండలంలోని నైనాల ప్రాథమికోన్నత పాఠశాలకు మరో ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించి పాఠశాల విద్యాభివృద్ధికి సహకరించాలని గ్రామానికి చెందిన బొడ్డు అశోక్ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓ రవీందర్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుకుంటున్న 109 మంది విద్యార్థులకు ఐదుగురు ఉపాధ్యాయులతో నెట్టుకొస్తున్నట్లు తెలిపారు.

రూ.15వేల ఆర్థికసాయం



కేసముద్రం: మున్సిపాలిటీ పరిధి అమీనాపురంలో మాల సహకార సంఘానికి చెందిన సభ్యుడు బొల్లెద్దు ఇస్సాక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు సోమవారం సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కోడిరెక్క వెంకన్న, నాగెల్లి ఆంద్రయ, బొల్లెద్దు సామేలు, విజయ్‌చందర్, అనిల్, సతీష్, విజయ్ పాల్గొన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

డోర్నకల్/చిన్నగూడూరు: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలానికి చెందిన రైతులకు 10రోటోవేటర్లు, 22 పవర్‌స్ప్రేయర్లు సబ్సిడీపై అందించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 50శాతం, జనరల్ రైతులకు 40శాతం, జనరల్ మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ పరికరాలను అందించనున్నట్లు తెలిపారు. రైతులు దరఖాస్తు, పట్టేదార్ పాసుపుస్తకం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, ట్రాక్టర్ ఆర్‌సీతో ఈనెల 6వ తేదీలోగా రైతు వేదికల్లో అందించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మరిపెడ రూరల్: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్టీయూ సంఘం ముందుండి అలుపెరగని కృషి చేస్తుందని, సంఘం మండల అధ్యక్షుడు కీసర రమేష్ రెడ్డి అన్నారు. పీఆర్టీయూ సభ్యత్వ నమోదు పక్షోత్సవాలలో భాగంగా సోమవారం మరిపెడ మండలం గుండెపూడి, తానంచర్ల, బావోజీగూడెం, తాళ్ల ఊకల్, గిరిపురం, రాంపురం ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్‌గౌడ్, రాష్ట్ర బాధ్యులు దోమల లింగయ్య, బయగాని రాంమోహన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గండి కరుణాకర్, సరోజ, గుర్రం వెంకన్న పాల్గొన్నారు.

యూరియా బస్తాల కోసం రైతుల పాట్లు

నెల్లికుదురు: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం ముందు సోమవారం యూరియా బస్తాల కోసం రైతులు క్యూలో నిల్చొని ఎండలో పాట్లు పడ్డారు. నెల్లికుదురు సొసైటీలో యూరియా బస్తాలు అయిపోవడంతో కొంతమంది రైతులు వెనుదిరిగి నిరాశగా వెళ్లారు.

పాఠశాలకు పెయింటింగ్ వేయించిన పూర్వ విద్యార్థులు

కురవి: మండలంలోని మొగిలిచర్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు 1992–193 సంవత్సరంలో ఏడవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.40వేల ఖర్చుతో పాఠశాలకు పెయింటింగ్, చిత్రాలను వేయించారు. సోమవారం పాఠశాలను పూర్వ విద్యార్థులు సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చల్లగుండ్ల ప్రవీణ్, వెంకన్న, లింగయ్య, ఉపేంద్రాచారి, బిక్కు, సీత, ప్రభావతి, పద్మ, మల్లికాంబ, లత, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీలకు రేగడి మట్టి..!

- నిబంధనలు పాటించని తయారీదారులు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- నాలా అనుమతి లేకుండానే ఇటుక బట్టీల తయారీ
- చోద్యం చూస్తున్న అధికారులు



ఇటుక బట్టీల కోసం నిల్వ చేసిన చెరువు మట్టి



రామన్నగూడెం గ్రామ పరిధిలో ఇటుక బట్టీ

నెల్లికుదురు: ఇటుకబట్టీల తయారీతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పడుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారి తీస్తుందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రామన్నగూడెం, కాచికల్, రాజులకొత్తపల్లి మేచరాజుపల్లి, వావిలాల తదితర గ్రామాల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండానే నిబంధనలను పాతరపెట్టి ప్రధాన రహదారుల పక్కనే ఇటుక బట్టీల తయారీ జోరుగా కొనసాగుతున్నాయి.

నాలా అనుమతి తీసుకోవాలి

ఇటుకబట్టీల తయారీకి తహసీల్ కార్యాలయంలో సాగు భూమిని ఇటుక బట్టీల యజమానులు కౌలుకు తీసుకుంటారు. దీనికి నాలా అనుమతి, నీటి పారుదల శాఖ, ఫారెస్టు వాతావరణ శాఖల అనుమతి తీసుకోవాలి. అవేమి అవసరం లేదన్నట్లుగా ఇటుకబట్టీల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా గ్రామస్తులకు డబ్బులు ఇచ్చి ఆయా గ్రామాల పరిధిలోని చెరువుల నుంచి రేగడి మట్టిని ఇటుకల తయారీకి వినియోగిస్తున్నామని ఇటుక బట్టీల నిర్వాహకులు బాహాటంగా చెప్పుకోవడం కొసమెరుపు.

నిబంధనలకు పాతర

ఇటుక బట్టీల తయారీకి మండలంలోని వివిధ గ్రామాల్లోని చెరువుల నల్లమట్టిని (రేగడి) గ్రామస్తులతో కుమ్మక్కై ట్రాక్టర్లలో బట్టీలకు తరలిస్తూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు. ఇటుక బట్టీల నుంచి వచ్చే దుమ్ముతో వాతావరణం కలుషితమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అనుమతి లేని ఇటుక బట్టీలను సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నోటీసులు జారీ చేస్తాం..



ఇటుకల బట్టీల తయారీకి నాలా అనుమతి తీసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న తర్వాత సాగు భూమిని నాలాకు మార్చిడి చేస్తాం. అప్పుడు ఆ భూమి యజమానికి ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయి. నాలా అనుమతి లేని ఇటుక బట్టీల నిర్వాహకులకు నోటీసులు జారీ చేస్తాం. చెరువు మట్టి తరలిస్తే చర్యలు తప్పవు.

- చంద నరేష్, తహసీల్దార్

బీజేపీతోనే పల్లెల అభివృద్ధి సాధ్యం

తొర్రూరు: బీజేపీతోనే పల్లెల అభివృద్ధి సాధ్యమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలపై బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించారు. బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రామ్మోహన్‌రెడ్డి మాట్లాడారు. బీజేపీ పాలనలో పల్లెలు, పట్టణాలు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో పల్లెలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, నాయకులు కొలుపుల శంకర్, పల్లె కుమార్, అలిసేరి రవిబాబు, నడిగడ్డ సందీప్, సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీజేపీని తీసుకెళ్తాం..

డోర్నకల్: రాబోయే రోజుల్లో ప్రతీ ఇంటికీ బీజేపీని తీసుకెళ్తామని బీజేపీ మండల అధ్యక్షుడు గణేష్‌నాయక్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం 'ఇంటింటికి బీజేపీ, ప్రతీ ఇంటికీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు'కు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన దేవానాయక్ మాట్లాడుతూ.. పార్టీ తరఫున బూత్ అధ్యక్షుడు ప్రతీ ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకులు నరేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు దేవానాయక్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె రెహమాన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మీనారాయణ, నాగేశ్వర్‌రావు, గఫూర్, హన్మంతు పాల్గొన్నారు.



తొర్రూరు: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

నేటి ధర్నాను విజయవంతం చేయండి

మహబూబాబాద్ అర్బన్ /మహబూబాబాద్ రూరల్ /కురవి: ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఐక్య ఉపాధ్యాయ సంఘాల పోరాటల కమిటీ జిల్లా స్టీరింగ్ సభ్యుడు బలాష్టి రమేశ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ బాలికల పాఠశాలలో సోమవారం ఐక్య ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీఈఓ స్థానంలో కలెక్టర్లకు ఇన్‌చార్జ్‌లను ఇవ్వడాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. డీఈఓ పోస్టులను ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓల పోస్టులను మంజూరు చేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 317 జీఓ బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యకమంలో సభ్యులు వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, సంజీవ, యాకూబ్, బాలాజీ పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

వైద్యశిబిరం

తొర్రూరు రూరల్: ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని కార్యదర్శి శోభ కోరారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో జనవికాస సంస్థ ఆధ్వర్యంలో తొర్రూరు మెడికేర్ ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ రమా, శైలజ, డాక్టర్ నరేష్, సిబ్బంది కిరణ్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

నానో యూరియాపై రైతులకు అవగాహన



నానో యూరియా వినియోగంపై వివరిస్తున్న ఏడీఏ శ్రీనివాసరావు, ఏఓ తిరుపతిరెడ్డి

మహబూబాబాద్ రూరల్: నత్రజని పోషకాన్ని అందించే నానో యూరియా పిచికారీ చేయడం ద్వారా మొక్కలు వినియోగ సామర్థ్యాన్ని పెంచవచ్చని ఏడీఏ అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని సంద్రాళ్లగూడెం గ్రామంలో నానో యూరియాపై అవగాహన కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేశారు. నానో యూరియా వాడకాన్ని డ్రోన్‌తో పిచికారీ చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. నానో యూరియాతో మొక్క ఎదుగుదల, పంట నాణ్యత బాగుంటుందని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.తిరుపతిరెడ్డి, కంబాలపల్లి ఏఈఓ ఎం.రంజిత్ కుమార్, డ్రోన్ పైలెట్ కార్తీక్ కుమార్, రైతులు దుబ్బ వెంకన్న, కల్లా అప్పిరెడ్డి పాల్గొన్నారు.

నల్లబెల్లం తరలిస్తున్న వాహనం పట్టివేత



పట్టుబడిన వాహనం చూపుతున్న పోలీసులు

గూడూరు: కేసముద్రం మండలం అర్పనపల్లి శివారులో జరిగిన తనిఖీలో 800కిలోల పటిక, 150కిలోల నల్లబెల్లం, 20లీటర్ల నాటుసారాతోపాటు మహీంద్రా బొలేరో వాహనం, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎస్. భిక్షపతి తెలిపారు. మండల కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సోమవారం ఆయన వివరాలు వెల్లడించారు. కేసముద్రం మండలం భవానిగడ్డతండాకు చెందిన నూనావత్ రాములు, సంగారెడ్డి జిల్లా నాగిలిగిద్ద మండలం మావినెల్లితండాకు చెందిన రాథోడ్ రమేష్‌తోపాలు ఒక మైనర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి, కానిస్టేబుల్లు బుచ్చయ్య, సుధాకర్, నరేష్, బాలకృష్ణ, నందకిశోర్, గద్దర్, సాయిరాం, అభిలాష్, యుగంధర్ పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం తల్లిపాల వారోత్సవాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టిస్తే, పిల్లల్లో రోగ నిరోధకశక్తి పెరిగి ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తల్లలకు వివరించారు. సీడీపీఓలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



కురవి: తట్టుపల్లిలో మాట్లాడుతున్న సీడీపీఓ లక్ష్మి



గార్ల: వారోత్సవాల్లో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు



గూడూరు: అంగన్‌వాడీ కేంద్రంలో..



నెల్లికుదురు: మునిగలవీడులో..



తొర్రూరు రూరల్: గోపాలగిరిలో..

జ్వర పరీక్షలు చేయించుకోవాలి

నెహ్రూసెంటర్: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో జ్వరం బారిన పడితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వర పరీక్షలు చేయించుకోవాలని సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని ఇందిరానగర్ సబ్‌సెంటర్, అర్బన్ పీహెచ్‌సీని సోమవారం పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్‌సెంటర్‌కు వచ్చే రోగులను పరీక్షించి మలేరియా, డెంగీ రక్త పరీక్షలు చేపట్టాలన్నారు. బీపీ, షుగర్ ఉంటే వారికి మందులను పంపిణీ చేయాలన్నారు. సీజన్‌లో వచ్చే వ్యాధులను అరికట్టేలా పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఎం దీనదయావతి, ఆశకార్యకర్తలు కళావతి, మమత పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారి శ్రీనివాస్

వైభవంగా ఆలయ ప్రారంభోత్సవం



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపనలతో ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెంపొందుతుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయ, విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, రాజ రాంమోహన్‌రెడ్డి దంపతులు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝూన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం డబుల్ బెడ్రూం కాలనీకి వెళ్లే దారికి నిర్మించిన ముఖ ద్వారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి, నాయకులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, పెరటి యాకుబ్ రెడ్డి, ఎక్కటి నాగిరెడ్డి పాల్గొన్నారు. తొర్రూరు మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి ప్రత్యేక పూజలను చేపట్టారు. నాయకులు నిరంజన్ రెడ్డి, హరిప్రసాద్ రావు, కిశోర్ రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బోదకాలు నివారణే లక్ష్యం

గంగారం: బోదకాలు నివారణ మన అందరి లక్ష్యమని గంగారం వైద్యాధికారి ప్రత్యూష అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆగస్టు 10 నుంచి 25వరకు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రోగ్రాంపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.

కార్యకర్తలను కాపాడుకుంటా..

పెద్దవంగర: కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామంలో ఇటీవల పాము కమలమ్మ (85) వయో భారంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దయాకర్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, కృష్ణమూర్తి శర్మ, కోట అశోక్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

బయ్యారం: ఈనెల 8నుంచి 10 వరకు కోల్‌కతాలో జరగనున్న స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్టీఎఫ్ఐ) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ పిలుపునిచ్చారు. మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాలునాయక్, వెంకన్న, భద్రునాయక్, సురేష్, ఆర్.వి.ప్రసాదరావు, వెంకన్న పాల్గొన్నారు.

స్కూల్ కనెక్టివిటీ ప్రోగ్రాం ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్టివిటీ ప్రోగ్రామ్ ఆగస్టు బ్యాచ్ సోమవారం ప్రారంభమైంది. ఈసందర్భంగా ఎస్పీటీసీ ఉపాధ్యాయుడు కాసం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 8వారాల పాటు కార్యక్రమం జరుగుతుందని, ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేస్తారన్నారు.

మొక్కలను సంరక్షించాలి

మహబూబాబాద్ రూరల్: ప్రతీ ఒక్కరు మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీఓ రఘుపతిరెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మహబూబాబాద్ మండలంలోని మల్యాల గ్రామంలో ఇంటింటికీ ఆరు మొక్కలను ఎంపీడీఓ రఘుపతిరెడ్డి సోమవారం పంపిణీ చేశారు. అదే విధంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.

వార్డెన్‌పై దాడిని ఖండిస్తున్నాం..



గూడూరు: మండలంలోని సీతానగరం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల వార్డెన్ బాలాజీపై విద్యార్థి బంధువులు దాడి చేయడాన్ని మండల ఉపాధ్యయులు సోమవారం తీవ్రంగా ఖండించారు. విద్యార్థి సిగరెట్ తాగుతున్నాడని మందలించిన వార్డెన్‌పై బంధువులు దాడిచేయడం సమాజంలో ఉపాధ్యాయులకు గౌరవం, రక్షణ కరువైందన్నారు. కార్యక్రమంలో పులుసం శ్రీనివాస్, ఈసం సురేందర్‌రావు, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, చందా పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

డోర్నకల్: పాతపెన్షన్ విధానాన్ని రద్దు చేసి నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ అబ్దుల్ అజీజ్, శివప్రసాద్ కోరారు. డోర్నకల్‌లో సోమవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 23న రాష్ట్ర స్థాయి మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పి.రాములు, సాహెబ్ అలీ, శ్రీనివాస్, శంకర్, అమీన్ పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

గూడూరు: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దశలవారీగా పోరాటానికి సిద్ధం కావాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ధనసరి రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో సోమవారం సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ చందా ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు.

కోళ్లఫాంను పరిశీలించిన ఏఈ

కేసముద్రం: మండలంలోని తావుర్య తండాలోగల మూడావత్ హాక్యాకు చెందిన కోళ్లఫాంలో ఆదివారం పదుల సంఖ్యలో బ్రాయిలర్ కోళ్లు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం ఏఈ రాజు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. కోళ్లు ఏదో వ్యాధి కారణంగా మృత్యువాత పడినట్లు తెలిపారు.

కోతుల దాడిలో వృద్ధురాలికి గాయాలు

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని బంకట్‌సింగ్‌తండాలో సోమవారం కోతుల దాడిలో బానోత్ రాజీ తీవ్రంగా గాయపడింది. పీహెచ్‌సీలో ప్రాథమిక చికిత్స అనంతరం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బంకట్‌సింగ్ తండాలో గత పదిహేను రోజుల్లో సుమారు 40మంది కోతుల దాడుల్లో గాయపడ్డారు. అధికారులు స్పందించి కోతుల దాడుల నుంచి కాపాడాలని తండావాసులు కోరుతున్నారు.

అటవీ సంరక్షణ సవరణ బిల్లును వ్యతిరేకిద్దాం..

గార్ల: అటవీ సంరక్షణ సవరణ బిల్లును ఆదివాసీలు వ్యతిరేకించాలని, పోడు భూములకు హక్కులు కల్పించాలని ఏఐటీఎఫ్ రాష్ట్ర నాయకుడు జి.సక్రు పిలుపునిచ్చారు. ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ పోరాట రోజును పురస్కరించుకొని ఆయన మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కవిత, ఇందిర, భారతి, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న కుంగిన కల్వర్టు



కుంగిన కల్వర్టు..

మరిపెడ రూరల్: గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని గిరిపురం శివారు శ్మశానవాటిక సమీపంలోని ఆర్ అండ్‌బీ రహదారిలోని కల్వర్టు కుంగింది. గిరిపురం క్రాస్ రోడ్డు సూర్యాపేట–మహబూబాబాద్ 365 హైవే నుంచి ఆనేపురం మీదుగా ఎల్లంపేట స్టేజీ వరకు ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మలుపు వద్ద కుంగిన కల్వర్టు డేంజర్‌గా ఉండడంతో ఏ మాత్రం ఆదమరిచిన ప్రమాదం తప్పదని వాహనదారులు చెబుతున్నారు. అధికారులు స్పందించి కుంగిపోయిన కల్వర్టును పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

6న బోనాల వేడుకలు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

తొర్రూరు: బోనాల పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాం సుందర్ కోరారు. ఈనెల 6న తొర్రూరులో బోనాల పండగ జరగనున్న నేపథ్యంలో సోమవారం పట్టణంలోని ముత్యాలమ్మ గుడి సమీపంలో ఏర్పాట్లను సీఐ గణేష్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావుతో కలిసి కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, ఏఈ రంజిత్, స్థానికులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, మనోహర్, కుశాల్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.